
మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :244 శనివారం జూన్ 27 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# నల్లగొండ తాసిల్దార్....
# ఇచ్చిన ఎన్వోసీని తక్షణమే రద్దు చేయాలి

- పొట్టి గుట్ట ఆక్రమణదారులు!కరెన్సీ నోట్ల గుట్ట!
- పొట్టి గుట్టపై చోట బడా నాయకుల నిర్వాహకం!.విల్లాలు కట్టే తీరుతాం!
- సర్వేనెంబర్ 697 పొట్టి గుట్ట దక్షిణం చల్క 19 ఎకరాల 4 గుంటల భూమి ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు.
- భూగర్భ శాఖ అనుమతులు లేకుండా మైనింగ్ పేరుతో గుట్టను తవ్వకాలు
- కోట్ల రూపాయలు దండుకుంటున్న కాంట్రాక్టర్లు!.చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాలకులు సంబంధిత అధికార యంత్రం!
- పర్యావరణం చుట్టూ ఉన్న ఆవాసాలు, నీరు, గాలి జంతు జీవరాసులు అస్తవ్యస్తం.
- నల్లగొండ తాసిల్దార్ ఇచ్చిన ఎన్వోసీని తక్షణమే రద్దు చేయాలి!
- పొట్టిగుట్ట పరిరక్షణ సమితి సభ్యులకు పోరాటం.
- గుట్ట సమీపంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, మిషన్ భగీరథ ట్యాంక్, బాంబు బ్లాస్టులతో విద్యార్థులకు కాలనీవాసులకు, ఆలయాల భక్తులకు శబ్ద, గాలి నీరు కాలుష్యం!.
- విద్యార్థులు వినికిడి శక్తి కూలిపోయే అవకాశం!

–జెసిపి లతో గుట్టలను కూల్చివేత




నల్గొండ,జూన్27(మనప్రజాప్రతినిధి):నీలగిరి ప్రకృతిని రమణీయంగా తయారు చేసిన నల్లని కొండలు తూర్పు, పడమర, ఉత్తరం ,దక్షిణం దిశలో నాలుగు సుందరమైన నల్లని కొండలు, ప్రాచీన చారిత్రక కలిగిన కొండలు లతీఫ్ సాబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్ట, కాపురాల గుట్ట, మరియు పొట్టి గుట్ట. ఈ నాలుగు కొండలు నల్లగొండకు పెట్టని గోడలు. నల్లగొండ, హనుమాన్ నగర్ హిందూపూర్ లో సర్వేనెంబర్ 697లో గల 19 ఎకరాల నాలుగు గంటల భూమి. ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసింది పొట్టి గుట్ట కింది చల్క మాత్రమే. పొట్టిగుట్ట ప్రభుత్వ భూమిలో ఉంది.

## ▶చోట బడా నాయకుల అండదండలతో పొట్టి గుట్ట ధ్వంసం:




ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసిన భూమిని పక్కకు పెట్టి కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకొని అది చాలక ప్రభుత్వ పొట్టి గుట్టపై పడగవిప్పి విష కోరలు విప్పుతున్న చోట బడా నాయకులు సంబంధిత అధికారులు. ప్రభుత్వ సంబంధిత నిమ్మకు నీరు వచ్చి నట్టుగా వ్యవహరిస్తున్నారు కాలనీవాసులు, పర్యావరణ ప్రేమికులు గగ్గోలు పెట్టి విన్నవించిన పెడచెవిన పెట్టిన తాసిల్దార్. జిల్లా తాసిల్దార్ ఎన్ ఓ సి జారీ చేసి మైనింగ్ తోకాలకు అనుమతించినట్లు పొట్టి గుట్ట పరిరక్షణ సమితి సభ్యులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో ఇంతకుముందే తెలిపారు.

## ▶దళితుల కాలనీలో పొట్టిగుట్ట!.... పొట్టలు నింపుకుంటుంది ప్రైవేటు వ్యవస్థ

ప్రకృతి పర్యావరణము పలుష్టమైపోతుంది., గుట్ట చుట్టూ నివసించే ఎస్సీ ఎస్టీ తదితర కాలనీ వాసులు ప్రకృతి వన్య ప్రాణులు, జల వనరులు, కాలుష్యానికి గురవుతున్నాయి.కొండగుట్టలలో మైనింగ్ వల్ల ఆవాస (నివాస) ప్రాంతాలపై అనేక దుష్ప్రభావాలు కలుగుతున్నాయి. ముఖ్యంగా గాలి కాలుష్యం డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, క్రషింగ్ వల్ల దుమ్ము వ్యాపించి ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి శబ్ద కాలుష్యం పేలుళ్లు, భారీ యంత్రాల శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు, మానసిక ఒత్తిడి కలుగుతుంది.నీటి కాలుష్యం మైనింగ్ వ్యర్థాలు చెరువులు, బావులు, భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. బ్లాస్టింగ్ వలనభూకంపనాలు బ్లాస్టింగ్ వల్ల ఇళ్లలో పగుళ్లు, నిర్మాణాలకు నష్టం కలుగుతున్నాయి.భూగర్భ జలాల తగ్గుదల తవ్వకాల కారణంగా నీటి మట్టం పడిపోతుంది.వ్యవసాయంపై ప్రభావం దుమ్ము, నీటి కొరత వల్ల పంటల దిగుబడి తగ్గుతుంది.జీవవైవిధ్యం నష్టం చెట్లు, మొక్కలు, అడవి జంతువుల ఆవాసాలు పగుళ్లు వచ్చి నాశనం అవుతున్నా యి భూసార క్షీణత సారవంతమైన నేల తొలగిపోవడం వల్ల భూమి ఉత్పాదకత తగ్గుతుంది. గుట్ట చుట్టూ ఉన్న ప్రజలకుఆరోగ్య సమస్యలు దగ్గు, ఆస్తమా, కంటి మరియు చర్మ వ్యాధులు పెరిగిపోయే అవకాశం ఉంది.సామాజికఆర్థిక సమస్యలు స్థానిక ప్రజల జీవనోపాధి దెబ్బతినడం, కొన్ని సందర్భాల్లో పునరావాస సమస్యలు ఏర్పడడం.మొత్తంగా, కొండగుట్టల మైనింగ్ వల్ల ఆవాస ప్రాంతాల పర్యావరణం, ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం మరియు జీవన నాణ్యతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి అని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.






మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వీ
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :244 శనివారం జూన్ 27 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# డ్రగ్స్‌పై సమాజమంతా ఏకమవ్వాలి భట్టి విక్రమార్క

● మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో సినీ ప్రముఖుల సందేశం
● శిల్పకళావేదికలో ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
● యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు






హైదరాబాద్, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఈగల్ ఫోర్స్, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తి, కుటుంబం, సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సందీప్ కుమార్ శాండిల్య, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అనితా రామచంద్రన్ పాల్గొని మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సినీ నటుడు రామ్ పోతినేని, సినీ నటి మీనాక్షి చౌదరి కూడా కార్యక్రమంలో పాల్గొని యువతకు సందేశం ఇచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజ అభివృద్ధికి ప్రతి యువకుడు తనవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రగ్స్ దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు, యువత, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో పనిచేస్తోందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పారిశ్రామికాభివృద్ధే ప్రజల సంక్షేమానికి పునాది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

▫ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో2026 ప్రారంభం
▫ ఎంఎస్ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహం
▫ పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం




హైదరాబాద్, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో2026ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శనను పరిశీలించి పలు సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధి అంటే కేవలం పెట్టుబడుల గణాంకాలు మాత్రమే కాదని, అది ప్రజలకు ఉపాధి కల్పించే శక్తిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. పరిశ్రమల విస్తరణతో యువతకు ఉద్యోగాలు, గ్రామీణ ప్రాంతాలకు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ప్రతి శుక్రవారం పారిశ్రామిక రంగ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను 2

# రూ.45 లక్షల బంగారం అప్పగించిన మహిళ

● నిజాయతీతో పెళ్లింట ఆనందం నిలిపిన హోటల్ క్యాషియర్
● మరిచిపోయిన నగలను యజమానులకు అప్పగింపు
● మహిళను ఘనంగా సన్మానించిన ఎస్పీ



తిరుపతి, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): డబ్బు, బంగారం కనిపిస్తే స్వాధీనం చేసుకునే ఘటనలు పెరుగుతున్న ఈ రోజుల్లో తిరుపతికి చెందిన ఓ హోటల్ క్యాషియర్ తన నిజాయతీతో అందరి ప్రశంసలు అందుకున్నారు. హోటల్‌లో మరిచిపోయిన సుమారు రూ.45 లక్షల విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలను భద్రంగా దాచిపెట్టి యజమానులకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ఆమె నిజాయతీతో ఓ పెళ్లింట ఆనందం మళ్లీ తిరిగి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం బెంగళూరుకు చెందిన శ్రీభరత్‌కుమార్ కుటుంబం తిరుమలలో వివాహ కార్యక్రమం ముగించుకుని తిరుగు ప్రయాణంలో తిరుపతిలోని జూపార్క్ రోడ్డులో ఉన్న ఓ హోటల్‌లో భోజనం చేశారు. అనంతరం బెంగళూరుకు చేరుకున్న తర్వాత తమ హ్యాండ్‌బ్యాగ్ కనిపించడం లేదని గుర్తించారు. ఆ బ్యాగులో వివాహానికి సంబంధించిన సుమారు 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.వెంటనే వారు అత్యవసర సేవల నంబర్ 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. తిరుపతిలోని హోటల్‌లోనే బ్యాగ్ మరిచిపోయి ఉండవచ్చని పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే హోటల్‌కు చేరుకుని విచారణ చేపట్టారు. అక్కడ క్యాషియర్‌గా పనిచేస్తున్న శశిని సంప్రదించగా, ఒక హ్యాండ్‌బ్యాగ్ దొరికిందని, దానిని భద్రంగా భద్రపరిచినట్లు ఆమె వెల్లడించారు.శశి ఆ బ్యాగ్‌ను వెంటనే పోలీసులకు అప్పగించారు. పోలీసులు బ్యాగ్‌ను పరిశీలించగా అందులో ఉన్న బంగారు ఆభరణాలు యథాతథంగా ఉండటంతో 2

# అసైన్డ్ భూముల విషయంలో పేదలకు అండగా ఉంటాం కేటీఆర్



▫ పరిగి బీఆర్ఎస్ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
▫ అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని వెల్లడి
▫ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు 2

# తాడిపత్రిలో మళ్లీ రాజకీయ ఉద్రిక్తత



✦ పోటాపోటీ నిరసనలకు పిలుపుతో ఉద్రిక్త పరిస్థితులు
✦ కేతిరెడ్డి పెద్దారెడ్డి గృహనిర్బంధం
✦ శాంతిభద్రతల దృష్ట్యా నిరసనలకు అనుమతి నిరాకరణ

అనంతపురం, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్గాలు ఒకే రోజు వేర్వేరుగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్గీయులు తాడిపత్రిలోని గాంధీ విగ్రహం వద్ద సామూహిక దీక్ష చేపడతామని ప్రకటించారు. అయితే ఈ దీక్షను అడ్డుకుంటామని టీడీపీ నేతలు ప్రకటించడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. అదే సమయంలో టీడీపీ వర్గం అనంతపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేల ఇళ్ల ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపడతామని ప్రకటించింది.జిల్లాలో మొహరం వేడుకలు, వీవీఐపీల పర్యటనలు ఒకేసారి ఉండటంతో భద్రతా ఏర్పాట్లపై ఒత్తిడి నెలకొన్న నేపథ్యంలో ఇరువర్గాల కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాల నిరసనలకు అనుమతి నిరాకరించారు. ఇరు వర్గాల నాయకులకు ముందస్తుగా చట్టపరమైన నోటీసులు జారీ చేసిన పోలీసులు శాంతిభద్రతలకు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు ఆయన నివాసంలోనే గృహనిర్బంధం చేశారు. ఆయన ఇంటి వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు తాడిపత్రిలోని గాంధీ సర్కిల్, ఇతర సున్నిత ప్రాంతాల్లో కూడా అదనపు పోలీసు బలగాలను మోహరించారు. తాడిపత్రిలో పరిస్థితిని పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణానికి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# పారిశ్రామికాభివృద్ధే ప్రజల సంక్షేమానికి పునాది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పెట్టుబడదారులకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నామని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, రీజనల్ రింగ్ రోడ్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి మరింత ఊతమిస్తాయని భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సాంకేతిక ఆవిష్కరణలు, నూతన పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ ముందంజలో నిలిచేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

# రూ.45 లక్షల బంగారం అప్పగించిన మహిళ




భరత్‌కుమార్ కుటుంబానికి సమాచారం అందించి వాటిని సురక్షితంగా అప్పగించారు. పోయిందనుకున్న విలువైన నగలు తిరిగి లభించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. క్యాషియర్ శశి నిజాయతీని కొనియాడుతూ భరత్‌కుమార్ కుటుంబ సభ్యులు ఆమెకు, వెంటనే స్పందించి సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వివాహానికి సంబంధించిన నగలు దొరకకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, శశి నిజాయతీ వల్లే తమ కుటుంబం పెద్ద నష్టాన్ని తప్పించుకుందని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు శశిని జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. నిజాయతీ మనిషి సంపాదించే గొప్ప ఆస్తి అని పేర్కొంటూ ఆమె బాధ్యత, నిబద్ధత సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ పనిచేస్తుందని, శశి వంటి నిజాయతీపరులను ప్రోత్సహించడం సమాజానికి అవసరమని అన్నారు.

# ముద్రగడ పద్మనాభంను పరామర్శించిన బొత్స సత్యనారాయణ

- హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన వైఎస్సార్‌సీపీ నేతలు
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



హైదరాబాద్,జూన్ 26 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, దవులూరి దొరబాబు, కదిరి బాబురావు, జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స సత్యనారాయణ వెంట ఉన్నారు. ముద్రగడ పద్మనాభంకు ధైర్యం చెబుతూ మెరుగైన వైద్యం అందుతోందని తెలుసుకున్నారు. అనంతరం ముద్రగడ పద్మనాభం తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబును కలిసి కుటుంబ సభ్యులకు బొత్స సత్యనారాయణ ధైర్యం చెప్పారు. చికిత్సపై ఆందోళన చెందవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముద్రగడ పద్మనాభం త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్సకు సంబంధించిన వివరాలను వైద్యులు బొత్స సత్యనారాయణకు వివరించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ పార్టీ నాయకులు, అభిమానులు సందేశాలు పంపుతున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకైన పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.



# నారాయణపేట చేనేత చీరలను కొనుగోలు చేసిన కలెక్టర్

నారాయణపేట, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం చేనేత కార్మికులను సందర్శించి మగ్గంపై నేస్తున్న నారాయణపేట కాటన్ చీరల తయారీ ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. బసుదే కిష్టప్ప నివాసానికి వెళ్లిన కలెక్టర్ చేనేత కార్మికులతో ముచ్చటిస్తూ వారి పనితీరు, ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక చీరను పూర్తిగా నేయడానికి ఎంత సమయం పడుతుందో, మగ్గంపై చీరల తయారీకి అనుసరించే విధానాల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. నారాయణపేట చేనేత ప్రత్యేకతలు, సంప్రదాయ నైపుణ్యం గురించి కార్మికులు ఆమెకు వివరించారు. ఇంట్లో తయారు చేసిన కాటన్ చీరలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి వాటి నాణ్యతను అభినందించారు. చేనేత కళాకారుల శ్రమను ప్రోత్సహించే ఉద్దేశంతో అక్కడే కొన్ని చీరలను కొనుగోలు చేశారు. దీంతో చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించే ముఖ్యమైన రంగమని, సంప్రదాయ వృత్తులను

# అసైన్డ్ భూముల విషయంలో పేదలకు అండగా ఉంటాం కేటీఆర్




పరిగి, జూన్26 (మన ప్రజా ప్రతినిధి): పరిగి నియోజక వర్గ బీఆర్ఎస్ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు అదే భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దళితులు, గిరి జనులు, పేద రైతుల భూములను పారిశ్రామికవాడల పేరుతో తీసుకుంటున్నారని విమర్శించారు. పరిగి నియోజకవర్గంలో కూడా పారిశ్రామికవాడల పేరిట పేదల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల అంగీకారం లేకుండా భూములు తీసుకోవడం సరికాదని, ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ముందుగా పట్టాలు ఇచ్చి, చట్టబద్ధమైన నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనను ప్రస్తావిస్తూ భూములు ఇవ్వలేదనే కారణంతో రైతులపై కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం దురదృష్టకరమని, ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అసైన్డ్ భూముల విషయంలో పేదలకు పార్టీ అండగా నిలుస్తుందని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. రైతులకు రైతుబంధు, పంట బోనస్, కౌలు రైతులు, రైతు కూలీలకు ఆర్థిక భరోసా, మహిళలకు నెలకు రూ.2,500 వంటి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని అన్నారు. పరిగి ప్రాంతానికి నీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. గతంలో రూపొందించిన ప్రణాళికలను పక్కనపెట్టి కొత్త పథకాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజలకు సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తే పార్టీ అండగా ఉంటుందని, చట్టపరంగా పోరాడుతామని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో కార్యకర్తలకు తగిన గౌరవం, అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# రేపు రాష్ట్రంలో భారీ వర్షాల సూచన

- ద్రోణి ప్రభావంతో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక
- పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- పజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచన



అమరావతి, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో శనివారం పలు జిల్లాల్లో చెదురుమదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రకర్ జైన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు కాకినాడ, కోనసీమ, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశముందని పేర్కొన్నారు. వర్షాల సమయంలో పిడుగుల ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు, వ్యవసాయ కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు కనిపించిన వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాగులు, వంకలు, నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. మత్స్యకారులు సముద్ర పరిస్థితులను గమనిస్తూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచనలు జారీ చేసినట్లు వెల్లడించింది. వాతావరణ పరిస్థితుల్లో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలకు సమాచారం అందిస్తామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా విపత్తుల నిర్వహణ శాఖను సంప్రదించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం పల్లా శ్రీనివాసరావు

- టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహణ
- ప్రజల వినతులు స్వీకరించి అధికారులకు ఆదేశాలు
- త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు



విశాఖపట్నం, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గాజువాక నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలుసుకుని వారి సమస్యలు, వినతులను శ్రద్ధగా ఆలకించారు. ప్రజలు లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తాగునీరు, రహదారులు, విద్యుత్, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించాలని పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలకు త్వరగా పరిష్కారం చూపడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రాధాన్యత అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యపై బాధ్యతాయుతంగా స్పందించి పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, ప్రతి సమస్యపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో

# మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతుల్లోనే ఉంది




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మంకల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని త్రివేణి పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా కల్లూరు ఏసీపీ మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల నివారణ సమాజంలో అందరి బాధ్యతని, యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకోవొద్దని అన్నారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా అధికంగా జరుగుతుందన్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం దృష్టిసారించిందన్నారు.పెడదారి పడుతున్న యువత కు కళాశాలల్లో కౌన్సిలింగ్ కల్పించాలని తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తన పై దృష్టి సాధించాలని సూచించారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:రూరల్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక యువతతో కలసి పోలీస్ స్టేషన్ నుండి ఎదులాపురం క్రాస్ రోడ్డు వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ మాట్లాడుతూ...నేటి యువత మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు.యువత ఎటువంటి దురలవాట్లకు బానిస కాకుండా సన్మార్గంలో నడిచి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలవాల్సిన యువత మాదకద్రవ్యాలకు బానిసలైతే, అది వ్యక్తిగత జీవితాలను మాత్రమే కాకుండా దేశ భవితనే ప్రమాదంలోకి నెడుతుందన్నారు. డ్రగ్స్ వ్యసనంతో యువత విద్య, ఉపాధి, ఆరోగ్యం, మానసిక స్థితి దెబ్బతింటాయన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ



మన ప్రజాప్రతినిధి తెలుగుదినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంచింతకాని మండలం జగన్నాధపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అడిషనల్ డీసీపీ రామానుజం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు, వీఐపీ కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్




మన ప్రజా ప్రతినిధి తెలుగు పత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం : పోలీస్ కమిషనర్ మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లాకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూమాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తునమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందించాలన్నారు. మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, యువత, అధికారులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్ములనకై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాధకద్రవ్యల నిర్ములన కై "ఐయమ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటో, సైన్ బోర్డు వద్ద సంతకం చేశారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు పాల్గొన్నారు.

# సంఘాల పేరుతో విద్యాసంస్థలను ఇబ్బంది పెట్టవద్దు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట డివిజన్ డిఎస్పి కార్యాలయం -పాఠశాల వాతావరణాన్ని దెబ్బతీవద్దు.విద్యాలయం ఆవరణంలో పెద్ద శబ్దాలతో నినాదాలు చేస్తూ విద్యార్థులను భయాందోళనకు గురి చేయొద్దు.విద్యాసంస్థల్లో సమస్యలు ఉంటే అధికారులకు పిర్యాదులు చేస్తే సమస్యలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారు.విద్యార్థుల రవాణా బస్సులు అడ్డగించడం, చందాల రూపంలో డబ్బు వసూళ్లకు పాల్పడడం చట్ట విరుద్ధం.సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్.ప్రవేట్ విద్యాసంస్థల ను సంఘాల పేరుతో ఇబ్బందులు, బెదిరింపులకు గురి చేస్తున్నారు అని వివిధ సమస్యలపై ప్రవేట్ విద్యాసంస్థల నుండి పిర్యాదు వస్తున్నాయి, గురువారం రోజున సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల త్రివేణి పాఠశాలలోకి కొంత మంది వ్యక్తులు విద్యార్థి సంఘాల పేరుతో అక్రమంగా చొరబడి కార్యాలయం తాళాలు పగలగొట్టి, పెద్దగా నినాదాలు చేస్తూ విద్యార్థులను భయాందోళనకు గురిచేసిన విషయమై యాజమాన్యం పిర్యాదు మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు చట్టపరకారం క్రిమినల్ కేసు నమోదు చేశాం అని సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో తెలిపినారు. విద్యార్థి సంఘాల పేరుతో విద్యార్థులకు అసౌకర్యం కలిగించవద్దు, విద్యాసంస్థల యాజమాన్యాలను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయవద్దు అని ఈ సందర్భంగా వివిధ రకాల సంఘాలకు డీఎస్పీ సూచించారు. పాఠశాలల్లో, విద్యాసంస్థల్లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం, విద్యార్థులను రవాణా చేసే బస్సులను అడ్డుకోవడం, యాజమాన్యాలను లేదా ఉపాధ్యాయులను బెదిరించడం, పెద్ద శబ్దాలతో నినాదాలు చేస్తూ విద్యార్థులు భయపడేలా వాతావరణం సృష్టించడం, చందాల రూపంలో డబ్బు వసూళ్లు చేయడం వంటి చర్యలకు పాల్పడడం చట్ట విరుద్ధం అని హెచ్చరించారు.ప్రవేటు విద్యాసంస్థల్లో ఏవైనా సమస్యలు ఉంటే, వాటిపై సంబంధిత జిల్లా అధికారులకు, విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేయాలి, సమస్యలపై అధికారులు నిబంధనల ప్రకారం విచారణ, దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అంతే కానీ, విద్యార్థి సంఘాల పేరు చెప్పుకుని పాఠశాలల్లో ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవద్దని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తూ వారికి అసౌకర్యం కలిగించకూడదని సూచించారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే విద్యాశాఖ అధికారులకు లేదా ఉన్నతాధికారులకు మాత్రమే నివేదించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విద్యాసంస్థల నిర్వహణకు ఆటంకం కలిగిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డివిజన్ డీఎస్పీ స్పష్టం చేశారు. కేసులు నమోదు చేయడం, బైండోవర్ చేయడం లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# డి అడిక్షన్ సెంటర్ నందు బాధితులకు పండ్లు, క్రీడా సామాగ్రి అందించిన పోలీసులు,డాక్టర్స్




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణం హాజరైన రాష్ట్ర ఈగల్ పోలీస్ సిబ్బంది మత్తు రహిత సమాజమే లక్ష్యం: డీఎస్పీ ప్రసన్నకుమార్సూర్యాపేట జిల్లాను మత్తు రహితంగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాన్ని పట్టణ సీఐ వెంకట్‌తో కలిసి ఆయన సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న నలుగురు బాధితులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. మత్తు అలవాట్ల నుంచి ఉపశమనం పొందేందుకు వీలుగా క్యారమ్స్, చెస్ వంటి ఇండోర్ గేమ్స్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాపై యుద్ధం ప్రకటించామని, పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచామన్నారు. మద్యం తాగిన వారిని గుర్తించినట్లే, గంజాయి సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కిట్లను అందించిందని డీఎస్పీ అన్నారు. వ్యసనాల బారిన పడిన యువతను మార్చడానికి డీ-అడిక్షన్ కేంద్రం ఎంతో దోహదపడుతుందని, బాధితులు స్వచ్ఛందంగా చేరవచ్చని సూచించారు. మత్తు పదార్థాల సమాచారం కోసం ప్రజలు డయల్ 100, 112 లేదా 1908 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు రాష్ట్ర ఈగల్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది, డాక్టర్స్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఉన్నారు.

# ఈనెల 28,29 న జరిగే రైతు మేళాను రైతులు వినియోగించుకోవాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ 150 స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన ప్రదర్శనలు జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభ కు పకడ్బందీగా ఏర్పాట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కు కట్టుదిట్టమైన భద్రత చింతకాని మండలం జగన్నాథపురం వద్ద స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళా, ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి, జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించే రైతు మేళాలో 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు ప్రత్యక్ష అనుభవం కలిగేలా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులపై ప్రత్యేక డెమోలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి రైతుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు మేళాకు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, భోజన వసతులు, సమాచార కేంద్రాలు, తగిన సంఖ్యలో కౌంటర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులకు సౌకర్యాలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు.జూన్ 30న నిర్వహించే ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మీద దృష్టి ప్రచారాలు నమ్మవద్దు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట : మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ మాట్లాడారు కావున గత సంవత్సరంలో ఇబ్రహీంపూర్ కు ఇందిరమ్మ ఇల్లు 20 రావడం జరిగింది అందులో భాగంగా 4 ఇందిరమ్మ ఇండ్లు కంప్లీట్ అవ్వగా మరియు 6 ఇందిరమ్మ ఇండ్లు వివిధ నిర్మాణ దశలో 1 ఇందిరమ్మ ఇల్లు పెండింగ్లో ఉండగా మరియు 9 ఇందిరమ్మ ఇల్లు షేర్ వాల్ కాంట్రాక్ట్ కు ఇవ్వడం జరిగింది ఇందిరమ్మ లబ్ధిదారులు మా వద్ద డబ్బులు లేకపోవడం వల్లనే కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగిందని లబ్ధిదారులు తెలియజేయడం జరిగింది ఇందులో ఎవరి బలవంతం లేదు మా ఇష్టపూర్వకంగానే కాంట్రాక్టు బేస్ కు అప్పగించామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలియజేయడం జరిగింది మరియు కాంట్రాక్టు వారు బిల్లులు తీసుకొని పరారు అయినరు అని చెప్పడం ఆ వాస్తవం తప్పుడు ప్రచారాలు చేయవద్దని మరియు. డి ఈ. మరియు.ఏఈ. వీరికి ఎలాంటి సంబంధం లేదు అని మరియు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేసిన అటువంటి వారి మీద ఇకమీదట కఠిన చర్యలు తీసుకోబడుతాయి. మరియు ఇబ్రహీంపూర్ ఇందిరమ్మ లబ్ధిదారులు వివరించడం జరిగింది


# హలో మాల చలో మెదక్ సభను దిగ్విజయం చేయండి
## జిల్లా అధ్యక్షులు మసాయిపేట్ మల్లేశం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 26: హలో మాల చలో మెదక్ ఆదివారం మాయా గార్డెన్ లో జరగబోవు సభకు మాల కుల బాంధవులు వచ్చి సభను దిగ్విజయం చేయాలని జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మాసాపేట మల్లేశం అన్నారు, శుక్రవారం రామాయంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని మాల, మాల ఉపకులాలు సభ్యులు,అందరు కలిసి ఇంటికొక మనిషి తరలి రావాలని అన్నారు, మాలల,మాల ఉపకులాల మీద ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, మందకృష్ణ మాదిగ ను ఒక పావుగా వాడుకొని, మాల ఉపకులాల మీద కక్షగట్టి ఏబిసిడి వర్గీకరణగా విభజించి, రోస్టర్ పాయింట్ విధానాన్ని ప్రవేశపెట్టి మాలలకు ఇవ్వవలసిన రోస్టర్ పాయింట్లు ఇవ్వకుండా, వర్గీకరణకు ప్రస్తుత జనాభాను తీసుకోకుండా,2011 జనాభాను పరిగణలోనికి తీసుకొని,మాలల జనాభాను తక్కువ చేసి, అన్యాయం చేసింది,, గత నెలలో ప్రభుత్వఉద్యోగ రిక్రూట్మెంట్లలో ఒక్క జాబు రాకుండా అడ్డుకున్నారు .ఇది ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమనిఅన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బైరం సిద్ధ రాములు, నాయకులు సురేందర్, ఏలియా, కట్ట ఏసు, ప్రసాద్, బాబు, మెట్టు ప్రకాష్, బ్యాగల ఎల్లం , టంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట లో ఘనంగా మొహరం ఉత్సవాలు





మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 26:చేగుంట మండల పట్టణ కేంద్రం లో మొహరం ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాలకు చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ, పాలకవర్గం సభ్యులతొ కలిసి మొహరం ఉత్సవాలు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమొహరం ఇస్లామీయ క్యాలెండర్‌లో తొలి నెలగా ముస్లింలు భావిస్తారని. ఈ నెలలో కర్బలా యుద్ధంలో వీరమరణం పొందిన ఇమామ్ హసేన్, ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు మొహరం ఆచరిస్తారని . సత్యం, ధర్మం, న్యాయం కోసం చేసిన త్యాగానికి ప్రతీకగా మొహరం నిలిచింది కాబ్బటి . తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వేడుకలు “పీర్ల పండుగ“గా ప్రసిద్ధి చెందాయని . మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. గ్రామ ప్రజలు, భక్తిశ్రద్ధలతో మొహరం ఉత్సవాలను నిర్వహిస్తూ గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. పూర్వీకులు ప్రారంభించిన ఈ ఆచారాన్ని నేటి యువత కూడా అదే ఉత్సాహంతో కొనసాగించడం విశేషం. గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కలిసి మొహరం పీర్లను సంప్రదాయబద్ధంగా ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, ప్రత్యేక ప్రార్థనలు, భక్తి కార్యక్రమాల మధ్య గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు మొక్కులు చెల్లించుకుని పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.






# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు
## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ
## పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల, జూన్, 26:రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలే ఉండకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ విలీన గ్రామం, 12వ వార్డు చంద్రంపేటలో లబ్ధిదారురాలు కత్తెరపాక సౌందర్య-సంతోష్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్తూ.. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్న బియ్యం, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక చారిత్రాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రజల కొరకు మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానున్నట్లు వివరించారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుడిసెట్టి బాలరాజు, శ్రీనివాసుతో పాటు అబ్బగోని లచ్చయ్య, కొలకాని దశరథం, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట చేనేత చీరలను కొనుగోలు చేసిన కలెక్టర్

- మగ్గంపై చీరల తయారీని పరిశీలించిన ప్రియాంక
- చేనేత కార్మికులతో ముచ్చటించి వివరాల సేకరణ
- చేనేతకు ప్రోత్సాహం అందించాలనే సందేశం



నారాయణపేట, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం చేనేత కార్మికులను సందర్శించి మగ్గంపై నేస్తున్న నారాయణపేట కాటన్ చీరల తయారీ ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. బసుదే కిష్టప్ప నివాసానికి వెళ్లిన కలెక్టర్ చేనేత కార్మికులతో ముచ్చటిస్తూ వారి పనితీరు, ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక చీరను పూర్తిగా నేయడానికి ఎంత సమయం పడుతుందో, మగ్గంపై చీరల తయారీకి అనుసరించే విధానాల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.



నారాయణపేట చేనేత ప్రత్యేకతలు, సంప్రదాయ నైపుణ్యం గురించి కార్మికులు ఆమెకు వివరించారు. ఇంట్లో తయారు చేసిన కాటన్ చీరలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి వాటి నాణ్యతను అభినందించారు. చేనేత కళాకారుల శ్రమను ప్రోత్సహించే ఉద్దేశంతో అక్కడే కొన్ని చీరలను కొనుగోలు చేశారు. దీంతో చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించే ముఖ్యమైన రంగమని, సంప్రదాయ వృత్తులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించినట్లు అధికారులు తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మరింత మార్కెట్ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. చేనేత కార్మికుల జీవనోపాధి మెరుగుపడేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. అవసరమైన ప్రభుత్వ సహాయాలు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ పర్యటనతో చేనేత కార్మికుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లా పరిపాలన నుంచి లభిస్తున్న ప్రోత్సాహం చేనేత రంగ అభివృద్ధికి దోహదపడుతుందని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈ నెల 28న పల్స్ పోలియో కార్యక్రమం



హైదరాబాద్, జూన్ 26 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28 నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జూన్ 28న పోలియో బూత్‌ల ద్వారా, జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జూలై 1న అదనంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 22,979 పోలియో బూత్‌లు, 903 మొబైల్ బృందాలు, 903 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సుమారు 40.97 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 52.04 లక్షల బీవోపీవీ టీకా డోసులు జిల్లాలకు సరఫరా చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ బస్తీలు, కొత్త కాలనీలు, గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులకు ప్రత్యేకంగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని అధికారులు గుర్తు చేశారు. పోలియో రహిత హోదాను కొనసాగించేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. గతంలో పోలియో చుక్కలు వేసినా మరోసారి వేయించడం వల్ల పూర్తి రక్షణ లభిస్తుందని వివరించారు. తల్లిదండ్రులందరూ జూన్ 28న తమ 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో టీకా తప్పనిసరిగా వేయించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా అందరూ సహకరించి తెలంగాణను, దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# గుట్టపైబాంబ్స్ బిబ్లాస్ట్స్ కాలనీకి పొంచి ఉన్న ముప్పు, పాఠశాల విద్యార్థుల వినికిడి శక్తి కోల్పోవడం....

# మిషన్ భగీరథ ట్యాంకు కుప్పకూలే ప్రమాదం:

మెదటి పేజీ తరువాయి




పేరాసకు గురైన జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, సంబంధిత నాయకుల చేతిలో పొట్టి గుట్టనోట్ల కట్టలుగా మారింది. కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సుమారుగా 300కు పైగా విద్యార్థుల విద్యను అభ్యసిస్తున్నారు. గుట్టపై పేల్చే పేలుడు పదార్థాల వల్ల  కాలనీవాసులకు విద్యార్థులకు వినికిడి శక్తి కోల్పోతున్నారు మరియు పేలుడు పదార్థాల నుంచి వచ్చే విషవాయువు పీల్చడం ద్వారా చర్మవ్యాధులు & అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ భగీరథ ట్యాంక్ ద్వారా జిల్లా కేంద్రంలోని కొంత భాగానికి జిల్లా ప్రజలకు తాగునీళ్లు అందిస్తుంది. ఈ బాంబుల బ్లాస్ట్ వలన బ్యాంకు కుప్పకూలిపోవచ్చు, ఇప్పటికే కలుషితం తాగిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.క్రషింగ్ (రాతిని పగలగొట్టే యంత్రాలు) మరియు మైనింగ్ వల్ల అనేక పర్యావరణ, ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయి.రాతి క్రషింగ్ వల్ల అధిక దుమ్ము (సిలికా ధూళి) గాలిలో వ్యాపిస్తుంది: మైనింగ్ వ్యర్థాలు సమీపంలోని చెరువులు, వాగులు, భూగర్భ జలాలను కలుషితం అవుతున్నాయి. క్రషర్లు, పేలుళ్లు, భారీ యంత్రాల వల్ల అధిక శబ్దం ఏర్పడుతుంది రాత్రి వేళలో స్థానికులు ప్రశాంతంగా పోవడం లేదు ఇలానే కొనసాగితే తల సేమియా వ్యాధి వచ్చే అవకాశం ఉంటది. వీటితోపాటు ఆవాస ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, కంటి మరియు చర్మ సమస్యలు రావచ్చు అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.పొట్టి గుట్ట చుట్టూ ఉన్న సుందరమైన వనాలు, చెట్ల తొలగింపు వల్ల జీవవైవిధ్యం తగ్గిపోతుంది ఈ కొండపై ఉండే జాతీయ పక్షులు నెమళ్లు, జాతీయ జంతువు జింకలు, తెలంగాణ రాష్ట్ర పక్షి, పాలపిట్టలు, తెలంగాణ పుష్పం తంగేడు పువ్వుల చెట్లు, గుట్టపై ఉన్న వనాలు, చుట్టుపక్కల ఉన్న భవనాలు విధ్వంసానికి గురవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయంపై ప్రభావం  దుమ్ము వల్ల పంటల దిగుబడి తగ్గుతుంది; నేల సారవంతత దెబ్బతింటుంది.భూగర్భ జలాల తగ్గుదల  అధిక తవ్వకాల వల్ల నీటి మట్టం పడిపోవచ్చు కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు..వన్యప్రాణులకు  వాటి నివాస ప్రాంతాలు నాశనమవుతాయి.రోడ్లపై ప్రమాదాలు  ఖనిజాలను తరలించే భారీ లారీల రాకపోకల వల్ల ప్రమాదాలు, దుమ్ము, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతాయి.ఈ కారణాల వల్ల క్రషింగ్ మరియు మైనింగ్ కార్యకలాపాలు పర్యావరణ చట్టాలు, భద్రతా నిబంధనలు, కాలుష్య నియంత్రణ ప్రమాణాలను గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.లిపొట్టి గుట్ట చుట్టూ హిందూ దేవాలయాలు, ఆశ్రమాలు, మూడు వైకుంఠధామాలు  (స్మశాన వాటికలు)లిఈ గుట్ట చుట్టూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, ఎస్సీ, ఎస్టీ నిత్య ఆరాధించే గ్రామ దేవతలైన ముత్యాలమ్మ పోచమ్మ మైసమ్మ పోలేరమ్మ గుడులు గుట్ట ప్రాంతంలో వెలిశాయి. ఈ గుట్ట ఆక్రమ బకాసురుల ద్వారా  ధ్వంసమయ్యాయి.గుట్ట లేకపోవడం ద్వారా శవాలను కాల్చిన  కలుస్తమైన పొగ రావడం ద్వారా, గుట్ట నివసిస్తున్న స్థానికులకు పిలిచి రోగాల బారిన పడుతున్నారు.

# ▶ఆక్రమణ కూల్చివేత నిలిపివేయాలని దళిత సంఘాల ఆవేదన




జిల్లా తాసిల్దార్ ఇచ్చిన ఎన్జీవో ని వెంటనే రద్దు చేయాలి, అక్రమంగా తవ్వుతున్న గుట్టని నిలుపుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా తవ్వుతున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని గనుల మరియు భూగర్భ శాఖ చట్టం ప్రకారం తగిన చర్య తీసుకోవాలని అన్నారు. పొట్టిగుట్ట 1955 1956 పహానిర ప్రకారం గుట్ట దక్షిణ భాగంలోని ప్రైవేటు పట్టా భూమిని కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తులు పొట్టి గుట్టను ఆక్రమంగా స్వాధీనం చేసుకోవాలని తొలగించడం చట్ట విరుద్ధమైన చర్యలు కావడంతో వెంటనే వారిపై గుట్ట ఆక్రమణ చేసినందున రెవిన్యూ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలి. పొట్టి గుట్ట సరిహద్దులను మరియు ప్రైవేటు శిల్క సరిహద్దులను వేరు వేరు చేసి హద్దులు నిర్ధారణ చేసి హద్దురాళ్ళను పాతాలి. పొట్టిగుట్టను ఆక్రమ తుల్చివేత వలన చుట్టుపక్కల గల దళిత బస్తీ దేవాలయాలు మరియు మసీదులకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. గుట్టలో ఉన్న విలువైన రాళ్లను మట్టి ఇతర అమూల్యమైన కనిక సంపదను దోచుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే వీటికి విలువలు కట్టి వారి నుండి వసూలు చేయాలి అని అన్నారు. 1955 +56 నుండి 2013 –వరకు ఉన్న పహానిలా నిజ పత్రాలు ( 13) బి తగు చర్యలు తీసుకోవాలి. సంబంధిత డీడ్ డాక్యుమెంట్లు , ఈసీలు తగు సమాచారం తాసిల్దార్ కార్యాలయానికి మరియు జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు . తవ్వకాలను ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.